

# ఇసుకాసురుల బరితెగింపు..

- పట్టపగలే జీరో దందా....
- నిద్ర నటిస్తున్న అధికారులు...

ఇసుకాసురులు బరితెగిస్తున్నారు... పట్టపగలే జీరో దందాకు తెరలేపుతున్నారు.. పినపాక మండలంలో స్థానిక రాజకీయ నేతల అండదండలతో ఇసుక ర్యాంపుల బినామీల అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఇసుక ర్యాంపుల అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారు.





**మణుగూరు/పినపాక,నవంబరు 07 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని జానంపేట,సర్జత్ పల్లి ఇసుక ర్యాంపులలో బినామీలు బరితెగిస్తున్నారు. పట్టపగలే జీరో దందా యథేచ్ఛగా కోనసాగిస్తున్నారు. కొందరు రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉండడంతో...ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ..అదుపూ లేకుండా పోయింది. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిద్ర నటిస్తుండడంతో...ఇసుకాసురులు రెచ్చిపోతూ...ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. సాయంత్రం 6 గంటల సమయంలో ప్రతీ ర్యాంపు నుండి అధికంగా జీరో దందా సాగుతున్నా తమకేమీ తెలియనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.ఒకప్పుడు రాత్రి వేళల్లో జీరో దందా జరిగేది.కానీ ఇప్పుడు లారీ బ్రేక్ డౌన్‌ల పేరుతో కొన్ని లారీలు రోడ్డెక్కుతున్నాయి.లారీల సీరియల్ పేరుతో దందా...అదనపు బకెట్ల దందా...జీరో దందాల పేరుతో రోజుకు ఒక్కో ఇసుక ర్యాంపుకు సుమారు మూడు నుండి నాలుగు లక్షల రూపాయల అక్రమ ఆదాయం లభిస్తోంది. మరి ఈ దందాలు అన్నీ ఇసుక రాంపులో ఉంటున్న టి ఎస్ ఎం డి సి సిబ్బందికి తెలియదా అంటే తెలుసు... కానీ వారి పర్సెంటేజీ ఏ రోజుది ఆరోజుకే ఖచ్చితంగా ఇచ్చెయ్యాలి. లేకుంటే మరుసటి రోజు అదనపు బకెట్లకు దందాకు ఒప్పుకోరు.

## అతని కన్ను పడితే ప్రభుత్వ భూమి ఖతమే...

- అధికార బలంఉంది, నాకు అడ్డెవ్వరు...?
- ప్రభుత్వ చట్టాలు మా చుట్టాలే...!
- ప్రైవేట్ స్కూల్ యజమానిపై తుడుం దెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు...
- తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అల్లెం కోటి...

**మణుగూరు నవంబర్ 7 (విజయం న్యూస్):** అతను ఒక ప్రైవేట్ స్కూల్ యజమాని ప్రతిరోజు ప్రైవేట్ స్కూల్లో కంటే అధికార పార్టీ నాయకులతో చట్టా పట్టా వేసుకొని తిరుగుతూ అధికార పార్టీ నాయకులు అండదండలు చూసుకొని ప్రభుత్వ భూమి అతని కంటపడితే కతమే... వివరాల్లోకి వెళితే మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 138లో ప్రభుత్వ భూముల్లో




గిరిజన భూములలో ఎల్‌టిఆర్ కేసు భూముల్లో కూడా ప్రైవేట్ స్కూల్ నిర్మించి అధిక ఫీజులు వసూలు చేస్తూ స్థానిక పిల్లలకు రిజర్వేషన్ ప్రకారం ఫ్రీగా కేటాయించకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పాఠశాలలోనే స్టేషనరీతో పాటు యూనిఫాంలు వివిధ రకాల పిల్లలకు సంబంధించిన మెటీరియల్స్ అన్ని స్కూల్లోనే విక్రయాలు చేస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నాయి. స్కూల్ ఫీజులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన వాటి కంటే భారీగా వసూలు చేస్తూ తన మార్క్ ప్రదర్శిస్తున్నాడు . ఇటీవల కాలంలో కూడా మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు లేకుండా ఇంటి పన్ను తీసుకొని తనకున్న రాజకీయ పలుకుబడితో బినామీల ద్వారా లక్షలు సంపాదించుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో 9/77, POT,1/70,LTR, ఐదవ షెడ్యూల్ చట్టాలను తుంగలోకి తొక్కుతున్నాడని తనకున్న అధికార పార్టీ అండదండలతో ఎందుకు పనికిరాని శిథిల వస్థలకు చేరిన బిల్డింగ్లను బీసీ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ మరియు హాస్టల్‌కు అప్పగించి భారీగా అద్దెలు వసూలు చేస్తూన్నాడు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు, అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ దొర, కొమరం శ్రీను, పినపాక మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు సుతారి వెంకన్న, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఐ.టీ.లో సీట్లు సాధించిన విద్యార్థులను సత్కరించి, ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే సండ్ర

- ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన పోట్రూ బ్రదర్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**కల్లూరు నవంబర్07 (విజయం -న్యూస్):** శాంతినగర్‌కు చెందిన కంటిపూడి శ్రీహర్ష, ఖమ్మంపాటి రాజేశ్వరి అను విద్యార్థులు ఇటీవల విడుదలైన నీట్ ఎంట్రన్స్‌లో ఉత్తమ ర్యాంకులతో,కేరళ రాష్ట్రం(కాలికట్), తమిళ నాడు యూనివర్సిటీల్లో సీట్లు సాధించారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయుతగా పోట్రూకిరణ్ వారి తాతగారైన పోట్రూ లక్ష్మ య్య



చారిటబుల్ ట్రస్ట్ తరపున ఏర్పాటు చేసిన ఆర్థిక సహాయాన్ని,ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఎమ్మెల్యే విద్యార్థుల ను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించి,ఆర్థిక సహాయం అందజేసి,శుభా కాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు అంబేద్కర్ చూపిన మార్గంలో చదువును ఆయుధంగా చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షిం చారు.విద్య ద్వారానే సమాజంలో ఉన్నతు లుగా గుర్తింపబడతారని తల్లిదండ్రులు పెట్టు కున్న నమ్మకాన్ని,వారి కలలను సాకారం చే యాలని అన్నారు.పేద విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు,వారికి విద్యాపూర్తి అ య్యే వరకు ప్రతి సంవత్సరం ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందజేసెందుకు,ఆర్థిక సహా యం చేసేందుకు ముందుకు వచ్చిన పోట్రూ బ్రదర్స్ ను ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. విద్యార్థులను ఆదుకోవడం కోసం ముందుకు వస్తున్న దాతలను అభినందిస్తూ...విద్యలో రాణిస్తున్న నిరుపేద విద్యార్థులకు తమ వం తు సహకారం తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స.సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు,కాటేపల్లి రజినీకాంత్,ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,జెడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయి ల్,వార్డు సభ్యులు,పలువురు ప్రజా ప్రతినిధు లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన జీవోను సవరించాలి...

- అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇవ్వాలి...
- జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...

**మణుగూరు నవంబర్ 7 (విజయం న్యూస్):** వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవోను సమీక్షించలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక శ్రామిక భవనం వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలను కొడిశాల రాములు అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలను సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గడిచిన 8 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలు పెరుగు తున్న వ్యవసాయ కార్మిక సంఘాల చట్టాలను సాధించకపోవడం దారుణం అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేసేందుకు సిద్ధంగా లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం కూలీల ధరలు పెంచాలన్నారు రోజువారి కనీస కూలీ 600 రూపాయలు ఉండాలని దానికి అనుగుణంగా ప్రభుత్వం చట్టాలు చేయాలన్నారు వ్యవసాయ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ వర్తింప చేయాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచాలన్నారు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు వ్యవసాయ కూలీలకు ఇంటి స్థలం కేటా యించాలన్నారు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు



ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 21,22 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను మండలంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి, ఉప్పు తల నరసింహారావు, టీవీఎంవి ప్రసాద్, లెనిన్ బాబు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, తోట పద్మ, వైనాల నాగలక్ష్మి ,పల్లపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఘోరం

- 50 కిలోమీటర్లు బైక్ పై చిన్నారి మృతదేహం

**ఏన్కూరు, నవంబర్ 7(విజయం న్యూస్):** ఖమ్మం జిల్లాలో జరిగిన ఓ ఘటన మానవ సమాజం తలదించుకునేలా చేసింది. కూతురు మృతదేహాన్ని 50 కిలోమీటర్లు బైక్ పై తీసుకెళ్లిన



హృదయ విదారక సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం కొత్త మేడేపల్లి గిరిజన గ్రామానికి చెందిన ఒట్టి మల్లయ్య ఆది దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో చిన్న అమ్మాయి పేరు సుక్కి. ఈ చిన్నారి వయస్సు మూడు సంవత్సరాలు. శనివారం సాయంత్రం ఫిట్స్ రావడంతో ఏన్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. ఇక్కడ పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు చిన్నారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స జరుగుతున్న సమయంలోనే చిన్నారి మృతి చెందింది.



చిన్నారి మృతదేహం తరలింపుకు అంబులెన్స్ అందుబాటులో లేదు. ప్రైవేటు అంబులెన్స్ లో తీసుకెళ్లాలంటే డబ్బులు లేవు. దీంతో చేసేదేమీ లేక ఇంటికి వచ్చి బైక్ తీసుకెళ్లి ఖమ్మం నుంచి చిన్నారి మృతదేహాన్ని 50 కిలోమీటర్ల పైగా ఉన్న తమ స్వగ్రామానికి తీసుకెళ్లారు. ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కలిచివేసింది.





## నాయకులకు అభినందనల వెల్లువ

- పార్టీ కోసం పని చేయాల్సిందే
- ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్

**కారేపల్లి నవంబర్7 (విజయం న్యూస్):** మునుగోడు ఉప ఎన్నికల్లో పనిచేసిన టిఆర్ఎస్ నేతలకు వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, ఎమ్మెల్సీ టి.ఆర్.ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వైరా నియోజకవర్గ నుండి జిల్లా నాయకులు పసుపులేటి మోహన్ రావు, లకావత్ గిరిబాబు, ముత్యాల అప్పారావు, కారేపల్లి మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపిటిసి ఉమాశంకర్ సర్పంచ్ బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ లకు మిఠాయిలు తినిపించి ప్రత్యేకంగా తెలిపారు. నెలరోజుల పాటు తమ కుటుంబాన్ని వదిలేసి పార్టీ కోసం ఎన్నో అహర్నిశలు కృషి చేశారని వారు తెలిపారు. పార్టీ కోసం పని చేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. మునుగోడు మండలం కొంపల్లి ఎంపీటీసీ పరిధిలో పనిచేసిన బూతులలో 300కు పైగా మెజార్టీ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూర రాంబాబు సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు వైస్ చైర్మన్ దారవత్ మంగీలాల్ డైరెక్టర్ అడ్డగోడ ఐల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ లు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం శివాలయంలో ఘనంగా దీపాలంకరణ వేడుకలు

**బూర్గంపహాడ్,నవంబర్ 07 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రం రెడ్డిపాలెం గ్రామంలో శివాలయంలో పవిత్ర కార్తీక పౌర్ణమి సోమవారం సంధ్యాసమయంలో సహస్రదీపాలంకరణ,జ్వాలా తోరణం అశేష భక్త జన సందోహం లో కోలాహలంగా అత్యంత వైభవంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు దేవాలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. కిక్కిరిసిన భక్త జన సందోహంలో దేవాలయ ప్రాగణమంతా దేదీప్యమానంగా కన్నుల పండుగగా దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అయ్యప్ప భక్త బృందానికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అశ్వాపురం దళిత బిడ్డకు అరుదైన గౌరవం

**అశ్వాపురం, నవంబర్ 7,(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని జగజీవన్ రామ్ కాలనీకి చెందిన దళిత బిడ్డ నల్లగట్ల అజయ్ ప్రకాష్ కు సిద్దిపేట సిగ



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎండి సీటు లభించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తన తండ్రి నలగట్ల సత్య ప్రకాష్ ఎందరో నిరుపేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థానానికి చేర్చారు., తన తన యుడికి సైతం విద్య జ్ఞానాన్ని వారసత్వంగా అందించగా సిద్ది పేటలో సిగ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎండి స్థానాన్ని సాధించి అరుదైన గౌరవాన్ని పొందగలిగాడు. విద్యా వనంలో వికసించిన కుసుమం అజయ్ ప్రకాష్ ఆది నుంచి నీతి, నియమం, నిబద్ధత క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉత్తమ ఫలితాలను సాధించి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు.

## సుబ్లేడు ఆరోగ్య కేంద్రంలో కరోనా బూస్టర్ డోస్

**తిరుమలాయపాలెం, నవంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో సోమవారం కాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరోనా బూస్టర్ డోస్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు మూడవ డోసు వ్యాక్సినేషన్ వేయించుకొనుటకు సుబ్లేడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అనిత, గ్రామ సర్పంచ్ పోలే పొంగు సంజీవయ్య, మాదిరిపురం గ్రామంలోని సౌత్ ఇండియా ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల రాణి, పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు కరోనా




బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఏమైనా ఆహార పదార్థాలు భుజించే ముందు చేతులు శుభ్రపరచుకోవాలని అలాగే కరోనా మూడో డోస్ బూస్టర్ డోస్ తప్పనిసరిగా అందరూ ఎంచుకోవాలని అన్నారు అనంతరం బచ్చోడు హస్నాబాద్, గోనె తండా, సుబ్లేడు, పలు గ్రామాల నుండి హాజరైన వారిలో అధిక సంఖ్యలో వ్యాక్సినేషన్ వేయించుకున్నారు ఈ కార్యక్రమంలో రీజనల్ ఫోరం అధ్యక్షులు పోలేపొంగు మల్సూర్, జననిర్మాణ ఐక్యవేదిక మండల అధ్యక్షులు గుజ్జ నరసయ్య, హెల్త్ సెంటర్ స్టాఫ్ నర్స్ భవాని, ఫార్మసిస్టర్ జ్యోతి, ఏఎన్ఎం సుభద్ర, ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు కాసా వాలంటీర్లు నీలమ్మ, మానస, రజనీకాంత్, బద్రు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవార సహిత కార్తీకపౌర్ణమి సందడి..

## భక్తుల శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు!!


## దీపపు కాంతులతో ఆలయాలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోమవార సహిత కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది.శైవ,వైష్ణవ క్షేత్రాలలో భక్తుల పోటెత్తారు.దీపపు కాంతులతో ఆలయాలన్ని కలకలలాడుతుండగా శివనామ స్మరణతో మారుమోగుతున్నాయి. కూసుమంచిలోని అతిపురాతన శివాలయం లోను బంజరలోని నీలాద్రి లోను అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయం లోను,భద్రాద్రి రామాలయంలోను,ఖమ్మం లోని శివాలయం లోను ,ఇలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని దేవాలయాలలో భక్తులతో కిటకిట లాడుతున్నాయి.**









**ఖమ్మం/ అశ్వారావుపేట నవంబర్ 7(విజయం న్యూస్):** కార్తీక పౌర్ణమి తేదీ.సమయంలలో గందరగోళం ఏర్పడింది. ఇక దృక్ పంచాంగం ప్రకారం నవంబరు 7వ తారీకు సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాలకు పౌర్ణమి తిథి ప్రవేశిస్తుందని, ఎనిమిదో తేదీ సాయంత్రం నాలుగు గంటల 31 నిమిషాలకు ఇది ముగుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి కి పూర్ణ చంద్రుడు కనిపించడమే ప్రాధాన్యత కాబట్టి, 8 వ తారీకు రాత్రి పౌర్ణమి ఘడియలు ఉండడం లేదు కాబట్టి, ఏడవ తారీఖునే ప్రామాణికంగా తీసుకొని కార్తీక పౌర్ణమి నిర్వహించుకోవాలని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చెప్పారు.పైగా 8 వ తేది చంద్రగ్రహణం ఉండటం పై గందరగోళం ఏర్పడింది.పండితుల సూచన మేరకు ఎక్కువ మంది ఈ రోజు నే రాత్రి పూర్ణ చంద్రుడు ఉండటం తో ప్రమాణికంగా తీసుకొన్నారు.

**కార్తీక పౌర్ణమి విశిష్టత**

కార్తీక సోమవారం నాటి సాయంత్రం, కార్తీక పౌర్ణమిగా 365 వత్తుల దీపాలను, ఉసిరిక దీపాలను వెలిగించి భగవంతుని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయని నమ్మకం.

**365 వత్తులతో దీపారాధనతో విశేష ఫలితాలు**

కార్తీక పౌర్ణమి నాడు, అందునా కార్తీక సోమవారం కావడంతో చాలా స్పెషల్ అంటున్నారు. ఈ రోజు ఉదయం నుంచి భక్తులు నదీస్నానమాచరించి, శివునికి అభిషేకం చేసి, విష్ణువుకి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి , ఉపవాస దీక్షను ఆచరించి చంద్రోదయం తరువాత 365 వత్తులు వెలిగించి దీపారాధన చేస్తే, 365 రోజులలో మనం ఎప్పుడైనా పూజలలో చేసిన లోపాలు తొలగిపోయి, అంతా మంచి జరుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ క్రమంలోనే కార్తీక పౌర్ణమి నాడు దీపారాధన చేస్తారు. ఇక ఈ రోజు దాన ధర్మాలు చేస్తే కూడా విశేషమైన ఫలితం ఉంటుందని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు.

కార్తీక పౌర్ణమి రోజు విశిష్టత ఇదే శివుడికి, విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన ఈ కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజు శ్రీ మహా విష్ణువు మత్స్య అవతారం దాల్చారని, ఇక శివుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించి త్రిపురారి గా పూజలు అందుకున్నాడని పురాణాలు చెబుతున్నాయి. త్రిపురాసుర సంహారం ఆనందంలో దేవతలందరు దివి నుంచి దిగి వచ్చి దీపాలు వెలిగించి పండుగ చేసుకున్నారని చెబుతారు. ఇక కార్తీక పౌర్ణమి రోజు అలంకార ప్రియుడైన శ్రీమహావిష్ణువుని భక్తులు విశేషంగా పూజిస్తారు. ఇదే సమయంలో అభిషేక ప్రియుడైన శివునికి పాలు తేనెతో అభిషేకాలు చేసి ఆరాధిస్తారు. ఇక కార్తీక దీపాలను వెలిగించి పూజ చేయడం వల్ల వెయ్యి చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని చెబుతారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో ఈ పండగను జరుపు కొంటున్నారు.కాచిన ఆవు పాలను బయట చంద్ర బింభం పడేలా ఉంచుతు,విష్ణు సహస్రనామం,శివపంచాక్షరీ మంత్రాలను జపించి అనంతరం ఆపాలను సేవిస్తే సమస్త రోగాలు నయమవుతాయని విశ్వాసం

---

## సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడప గడపకు చేరవెయ్యాలి

**అశ్వాపురం, నవంబర్ 7, (విజయం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అధ్వర్యంలో మండల యువజన విభాగం కమిటీ సభ్యులతో సోమవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు, మండల యువజన విభాగం ఇంఛార్జి మట్టపల్లి సాగర్ యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా మట్టపల్లి సాగర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసే అభివృద్ధి పనులను ప్రతి గడప గడపకు చేరవేసేందుకు యువజన విభాగం కమిటీలోని ప్రతి సభ్యుడు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రచారాన్ని నిర్వహించాలని, రానున్న ఎన్నికల్లో రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలుపొందెలా అడుగులు వెయ్యాలని,



మండలంలో పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమానికి యువజన విభాగం కమిటీ సభ్యులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని, ప్రతి నెలకోసారి యువజన విభాగం జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, లంకెల రమేష్, మంగళగిరి రామకృష్ణ, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నయిమ్, వెన్న రంజిత్ కుమార్, గుగూలోత్ రవి, కోలా భాస్కర్, జూపెల్లి కిరణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మల్లె సంపత్, ఇసంపల్లి సురేష్, రెడ్డిబోయిన మహేష్, జెన్ని రాజశేఖర్, కాశీపోగు ప్రవీణ్, కర్కపల్లి డేవిడ్ రాజ్, మంద రాంబాబు, మడిపల్లి ప్రశాంత్, రావుల అజయ్, వెర్పుల నరేష్, నజీర్ షోను, ఇరుగు నాగారాజు, మేకల భాస్కర్, నంద్రు సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ూూూ

---

## సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- మెట్ట ప్రాంతాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- రోడ్డుపై వంటా...వార్పు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**బూర్గంపహాడ్, నవంబర్ 07 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం స్థానిక పరిధిలోని రామాపురం గ్రామ రోడ్డుపై సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ




ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలకు ప్రభుత్వమే పక్క ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వాలని సోమవారం బాధితులు నడిరోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేసి నిరసన తెలియజేశారు. గత 84 రోజులుగా నిరాహార దీక్ష చేస్తూ 437 సర్వే నెంబర్లోకి వచ్చిన గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని కేసీఆర్ హామీ నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు నెలల కిందట గోదావరి ఉప్పొంగి ఇండ్లు మునిగిపోయి కట్టు బట్టలతో నిరశ్రయులు అయ్యారని వారి సమస్య పరిష్కారం కు, భద్రాచలం ముంపు ప్రాంతాన్ని పరామర్శకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 10,000 రూపాయలు ఇస్తామని, మెట్ట ప్రాంతంలో పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టి ఇస్తామని, వారి అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయల కేటాయిస్తామని చెప్పి ప్రగల్భాలు పలికి హామీ ఇచ్చి కనీసం ఇప్పటివరకు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా మండల అధికారులకు జిల్లా కలెక్టర్ కు, అనేకమంది ప్రజాప్రతినిధులకు మా గోడు విన్నవించుకున్నప్పటికీ, కేసీఆర్ హామీ నిలబెట్టుకోవాలని, కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో త్యాగాలతో నిర్మించుకున్న తెలంగాణలో ఈ తెలంగాణ ప్రజలే కూడు, గూడు, నీడ కోసం అడగడం దారుణమని వారన్నారు. ఈ మండలంలో ప్రభుత్వ భూమిని అనేకమంది భూస్వాములు స్వార్థపరులు ప్రజాప్రతినిధులు ఆక్రమించుకున్నారన్నారు. ఎంతోమంది పెట్టుబడిదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని మేము అడుగుతున్నది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నామని, .సర్వే నెంబరు 10, 437,438,452,453,454 లలో ఖాళీగా ఉన్న స్థలాన్ని ముంపు ప్రాంత ప్రజలకు కేటాయించాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైయస్ రెడ్డి, సత్యనారాయణ, బండ్ల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు మణుగూరు ఏరియా అధ్యక్షుడు మలికంటి రాము, పావురాల లాలయ్య, లలిత, ఆర్ లక్ష్మి, జ్యోతి, కుంజభద్రమ్మ, ఎస్ డి జీనత్, కోర%శీ% మీనాక్షి, అనంతలక్ష్మి, రమాదేవి, బట్టు రవి, వహిద్ పాషా, ఎస్ డి రఫి, మనోజ్, లక్ష్మి, లక్ష్మణ్, శ్రీను, సునీత, రాణి ,తదితరులు పాల్గొన్నారు.

---

## గోదావరి కరకట్ట కావాలని డిమాండ్

- సిపిఎం పార్టీ బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుందరయ్య గ్రామం, మసీదు రోడ్డు ప్రజలు

**బూర్గంపహాడ్, నవంబర్ 07 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సుందరయ్య నగర్, మసీదు రోడ్డు ప్రజలు గోదావరి కరకట్ట కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేము మండలంలో జులై నెలలో వచ్చిన గోదావరి వరదకి గురైన గ్రామాలు గోదావరికి కరకట్ట కట్టించాలని ప్రజలు కోరుతున్నామన్నారు. మేము ఊరు వదిలిపెట్టి ఎక్కడికి వెళ్లి పోయేది లేదని సుందరయ్య నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.



ఈ ప్రాంతంలో రోడ్లు డ్రైనేజీ మంచినీరు కరెంటు అభివృద్ధి చెందిన గ్రామాన్ని వదిలిపెట్టి ఎక్కడికి పోయేది లేదని మేము ఈ ప్రాంతంలోనే ఉంటామని కరకట్ట ప్రభుత్వం నిర్మించాలని, 1200 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, వెంటనే ఈ ప్రాంతం కరకట్ట ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని డిమాండ్ చేశారని తెలియజేశారు. మేము మెరక ప్రాంతాలకు కానీ ఇంకో ప్రాంతానికని వెళ్లే పరిస్థితి లేదని అన్నారన్నారు. మొత్తం గ్రామస్తులు ముక్తకంఠం తో సుందరయ్య నగర ప్రజలు తెలిపారన్నారు. అడ్డరోడ్డు ప్రాంతానికి ఎవరూ ఇల్లు ఉన్నవారు వెళ్ళట్లేదని, ఇంటి స్థలం ఇల్లు లేని నిరుపేదలు వెళ్లారని, వారికి ప్రభుత్వం సర్వే చేసి నిజమైన నిరుపేద కుటుంబాలకు స్థలం లేని కుటుంబాలని ఎంపిక చేసి వారికి ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాల్సిన అవసరం ఉందని, డబల్ బెడ్ రూమ్ కట్టించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్నవారికి ప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె అబిదా, పాలపాటి వేణు, విలాసాగర్ రజిని, నూర్జాన్, చంద్ర, గామాలపాటి రమేష్ ,బందెల లక్ష్మణరావు, బత్తుల ఏడుకొండలు, గుండం గట్టు అప్పారావు, టి కుమార్, పవన్, దాసు, నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

---



## బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ వితరణ చేసిన తాతా మధు

- పాల్గొన్న జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు

**కారేపల్లి నవంబర్7 (విజయం న్యూస్):** కాలు అవిటిగా ఉండి తన సొంత అవసరాల కోసం వేరే వాళ్ళ మీద ఆధార పడుతున్న కారేపల్లి మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన బానొత్ భద్రమ్మ గురించి తెరాస నాయకులు ముత్యాల వెంకటప్పారావు, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ దృష్టికి తీసుకెల్లగా వెంటనే స్పందించి, సోమవారం ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యలయం నందు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్విని కుమార్, ఉద్యమ కారులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన జడ్పిటిసి

**అశ్వాపురం, నవంబర్ 7, (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సీతారామపురం గ్రామపంచాయతీలో ఐదు లక్షల రూపాయల



వ్యయంతో సిసి రోడ్డును జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సర్పంచ్ చాప ఉమాదేవి, ఉపసర్పంచ్ కందుల వెంకన్న సీనియర్ నాయకులు దైద నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, మిట్ట కంటి సురేందర్ రెడ్డి, కాశిమల్ల రాధాకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో దివ్యాంగులకు లోన్లు

**తిరుమలాయపాలెం, నవంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు దివ్యాంగుల లోన్ల కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారికి దివ్యాంగుల సమక్షంలో సిడిపిఓ బాల త్రిపుర సుందరీ దేవి ఎంపీడీవో జయరాం నాయక్, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోన్ల కొరకు ఆన్లైన్ చేసుకున్న 82 మందికి గాను



ఇందులో ఒక వ్యక్తి చనిపోగా మరో వ్యక్తికి ఎస్సీ కార్పొరేషన్ లోను రావడం వలన మిగిలిన 80 మంది దివ్యాంగుల పేర్లను చీటీలో రాసి లాటరీ తీయగా బీరోలు గ్రామానికి చెందిన బూరుగు చంద్రకళ, దామల్ల మల్సూర్, సుబ్లేడు గ్రామానికి చెందిన గంధసిరి లక్ష్మీపతి, వీరికి లాటరీలో పేర్లు రావడం జరిగినది లాటరీలో పేర్లు వచ్చినవారు తెలంగాణ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తూ నిరుపేదలైనటువంటి మాకు గవర్నమెంట్ ఈ విధంగా సహకరించడం చాలా ఆనందకరమని సంతోషాన్ని తెలియజేశారు.

### తహాసిల్దార్ భగవాన్ రెడ్డికి ఎస్ఆఫ్ఐ ఆధ్వర్యంలో

## మెమోరాండం అందజేత

- విద్యార్థుల సమస్యలపై విద్యార్థులు నేరుగా కలవచ్చు తహసిల్దార్ భగవాన్ రెడ్డి

**బూర్గంపహాడ్, నవంబర్ 07(విజయం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో ఎస్ఆఫ్ఐ విద్యార్థీ విభాగం నాయకులు సందీప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ గా తరలి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డిని కలిసి విద్యార్థుల ఆధాయ,కుల ధ్రువీకర పత్రాలు తొరగా ఇవ్వాలని మెమోరాండంతో కోరారు.ఈ సందర్భంగా తహసిల్దార్ భగవాన్ రెడ్డి వారితో మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ఒక్క విద్యార్థికి చెందిన ఆధాయ,కుల ధ్రువీకర పత్రాలు పెండింగ్ లో లేవ్వని ఎవరైనా విద్యార్థులు తమ ఆధాయ,కుల ధ్రువీకరణ,పలు పత్రాలు




అత్యవసరం ఉన్నా ఏమైనా సమస్య ఉంటే వెంటనే నేరుగా కలిసి చెబితే తమ సమస్య పరిష్కారం వెంఠనే జరుగుతుందని సాను కూలంగా స్పందించి విద్యార్థినీ,విద్యార్థులకు ఎస్ఆఫ్ఐ విభాగానికి సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ఐ అక్బర్ ఉన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.